ప్రజాశక్తి

మంగళవారం 7 మే 2024

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

భ్రమలు తప్ప భరోసా ఏదీ ?

- విశాఖ స్టీల్‌ప్లాంట్ ఊసెత్తని మోడీ, చంద్రబాబు
- సుజల స్రవంతిపై మళ్లీ మోసపూరిత మాటలే
- తేలిపోయిన సిఎం రమేష్ గాలిమాటలు
- చప్పగా కూటమి ప్రజాగళం సభ



మోడీకి జ్ఞాపిక అందజేస్తున్న చంద్రబాబు, చిత్రంలో నాగబాబు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా కార్మికులు చేస్తున్న సుదీర్ఘ పోరాటం ప్రధాని నరేంద్ర మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు పట్టినట్లులేదు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం ఉగ్గినిపాలెంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజాగళం ఎన్నికల ప్రచార సభకు వచ్చిన ప్రధాని మోడీ స్టీల్‌ప్లాంట్‌పై స్పందిస్తారని కూటమి అభ్యర్థులు భావించారు. అయితే మోడీ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటామనిగానీ, ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించి ఆదుకుంటామనిగానీ చెప్పలేదు. కూటమి అధికారంలోకి వస్తే దేవాలయాలపై దాడులు జరగకుండా అరికడతామన్న ఆయన వేల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వరంగ సంస్థ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షిస్తామన్న భరోసా ఇవ్వలేదు. దీంతో స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను నిలిపివేసే సత్తా అనకాపల్లి లోక్‌సభ బిజెపి అభ్యర్థి సిఎం రమేష్‌కు వుందన్న ప్రచార ప్రగల్భాలకు విలువలేకుండాపోయింది. రమేష్ చెప్పిందతా ఒట్టిదేనని తేలిపోయింది. స్టీల్‌ప్లాంట్‌పై మోడీని ఒప్పించే శక్తి రమేష్‌కు లేదని సోమవారం జరిగిన ప్రధాని సభతో అర్థమైంది. పంచదార అమ్మకాలపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలు, దిగుమతులతో ఫ్యాక్టరీలకు కల్గిన నష్టాల్ని రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని నెట్టారు. చెరకు పంటకు మద్దతుధర ప్రభుత్వం ఇవ్వక, పెరిగిన పెట్టుబడి భారంతో నష్టపోయిన చెరకు రైతు పంటకు దూరమైతే రాష్ట్ర ప్రభుత్వం వల్ల చెరకు పంటకు దూరమయ్యారని ప్రజలను నమ్మించబూనుకున్నారు.

సుగర్ ఫ్యాక్టరీల మూతకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్న ప్రధాని కూటమి అధికారంలోకి వస్తే చెరకు ఫ్యాక్టరీలను పునరుద్ధరించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటామని మాత్రం హామీ ఇవ్వలేదు.. సరికదా సుగర్ ఫ్యాక్టరీలను ఇథనాల్ తయారీ పరిశ్రమలుగా మార్చుతామన్నట్లు ఆయన మాటలున్నాయి. పోలవరం ప్రాజెక్టు మిగతా 2లో..

ప్రజలను మరోసారి

మోసం చేసిన మోడీ, బాబు

- విభజన హామీలు, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై పెదవి విప్పని కూటమి నేతలు
- ఖండించిన సిపిఎం అనకాపల్లి, విశాఖ జిల్లా కమిటీలు

ప్రజాశక్తి - అనకాపల్లి, విశాఖపట్నం : అనకాపల్లి జిల్లాలో ఎన్‌డిఎ కూటమి నిర్వహించిన ఎన్నికల సభలో దేశ ప్రధాని మోడీ, తెలుగుదేశం అధినేత చంద్రబాబు వారి ప్రసంగాల్లో కనీసం ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాలపై పెదవి విప్పకపోవడం దారుణమని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు వారు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రధానితో తనకు అత్యంత సాన్నిహిత్యం ఉందని చెప్పుకుంటున్న బిజెపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మొద్దని మోడీతో ఎందుకు చెప్పించలేకపోయారని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ పట్ల మోడీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నదీ, లేనిదీ చంద్రబాబు ప్రకటించాలని డిమాండ్ చేశారు. టిడిపి, వైసిపి అవకాశవాద రాజకీయాలకోసం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను బలిచేస్తున్నాయని తెలిపారు. ప్లాంట్‌కు ద్రోహం చేస్తున్న తెలుగుదేశం, వైసిపి అభ్యర్థులు గాజువాక నియోజకవర్గంలో పోటీ నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి సంబంధించి పోలవరానికి రూ.15 వేల కోట్లు ఇచ్చామని చెబుతున్నారని, అవన్నీ కాంట్రాక్టర్ల చేతుల్లోకి వెళ్లాయి తప్ప అక్కడ నష్టపోయిన గిరిజనులకు ప్రయోజనం కలగలేదని తెలిపారు. పునరావాసం కోసం రూ.33 వేల కోట్లు అవసరమైతే రూ.400 కోట్లు ఇచ్చి కేంద్రం చేతులు దులుపుకుందన్నారు. అడవి బిడ్డలను గోదారిలో ముంచారని తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశాఖ రైల్వేజోన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొంగనాటకాలాడుతున్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రధాన అంశాలేవీ ప్రస్తావించకుండా విమర్శలకే పరిమితమయ్యారని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, సిపిఎస్ రద్దు వంటి అంశాలపై తమ వైఖరిని వెల్లడించకుండా కప్పదాటు వైఖరిని ప్రదర్శించారని తెలిపారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి గొంతుకోసింది టిడిపి అయితే, వైసిపి వచ్చాక తాండవ, ఏటికొప్పాక ఫ్యాక్టరీలను మూసివేశారన్నారు. వీటికి ప్రధాన కారణం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలేనని తెలిపారు. చెరుకు మిగతా 2లో..

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణతో గాజువాక అభివృద్ధి

వార్త సెంటర్ స్ప్రెడ్‌లో..

జగన్ మళ్లీ గెలిస్తే రాష్ట్రం ఎడారే!

వార్త 2లో..

బిజెపి తొత్తులను చిత్తుగా ఓడించండి

వార్త సెంటర్ స్ప్రెడ్‌లో..

గంగవరం పోర్టు యాజమాన్యంతో

చర్చలు విఫలం

సమ్మె కొనసాగిస్తామన్న కార్మికులు

ప్రజాశక్తి - గాజువాక : అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం, కార్మికులు మధ్య సోమవారం మధ్యాహ్నం పోర్టు లోపల జరిగిన చర్చలు విఫలమయ్యాయి. కార్మికులు లేవలెత్తిన పలు డిమాండ్లకు స్థానిక అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం సమ్మతి తెలపలేదు. అహ్మదాబాద్‌లోని తమ ఉన్నత యాజమాన్యంతో మాట్లాడి చెబుతామని పేర్కొంటూ రెండు, మూడు రోజులు సమయం కావాలని స్థానిక యాజమాన్యం చెప్పింది. దీనిపై కార్మికులు స్పందిస్తూ డిమాండ్లను నెరవేరిస్తేనే తాము సమ్మెను విరమిస్తామని తెగేసి చెప్పారు. రూ.36 వేల జీతంతో పాటు, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఇతర సమస్యలనూ ప్రస్తావించారు. డిమాండ్లను నెరవేర్చని పక్షంలో సమ్మెను కొనసాగిస్తామన్నారు. చర్చల్లో పోర్టు యాజమాన్యం తరపున హెచ్‌ఆర్ సిఎస్ రాజు, కార్మికుల తరఫున గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు అప్పారావు, పేర్ల నూకరాజు, కదిరి సత్తయ్య, నోళ్లి తాతారావు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు ప్రలోభాల ఎర

డబ్బులు పంచుతూ చిక్కిన టిడిపి, వైసిపి మద్దతుదారులు



డబ్బులు పంచుతున్న వారిని పట్టుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాల వద్ద సోమవారం ప్రలోభాలకు అధికార, ప్రతిపక్ష పార్టీలు తెరలేపాయి. వైసిపి, టిడిపి మద్దతుదారులు డబ్బులు పంచుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు చిక్కారు. అయితే వారిపై చివరకు ఎటువంటి కేసూ నమోదు కాకపోవడం గమనార్హం. ఫెసిలిటేషన్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వర్తించే జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగుల కోసం ఈ నెల 5 నుంచి విశాఖలోని ఎయులో ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సోమవారం ఉదయమూ కొనసాగింది. ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు వచ్చిన ఉద్యోగులకు డబ్బులు పంచుతూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. ఉత్తర నియోజకవర్గంలోని అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఆర్టీసీ ఉద్యోగులు లక్ష్యంగా ఓటుకు రూ.2500 నుంచి రూ.3000 వరకూ ఆశ చూపి వారిని ప్రలోభ పెడుతున్న సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం గమనించి పట్టుకుంది. కార్మిక నాయకునిగా చెప్పబడుతున్న పడాల రమణ వద్ద రూ.35 వేల నగదు వారికి చిక్కింది. ఎవరైతే డబ్బులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతారో వారికి నగదు, ఫోన్ పే రూపంలో డబ్బులు చెల్లించినట్టు అక్కడే ఉన్న కొందరు మీడియాకు చెప్పారు. ఇదిలా ఉండగా డబ్బులు పంచుతూ దొరికిన వారిలో ఒకరు ఉత్తర నియోజకవర్గం వైసిపి అభ్యర్థి కెకె.రాజు అనుచరుడు. ఆయన్ని కెకె.రాజు వచ్చి తనతో తీసుకెళ్లిపోయారు. విచారణ అనంతరం పడాల రమణను విడిచిపెట్టారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నివేదిక అనంతరం చర్యలు చేపడతామని ఎన్నికల అధికారులు, మిగతా 2లో..

జగన్ మళ్లీ గెలిస్తే రాష్ట్రం ఎడారే!

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం ఎడారి కావడం ఖాయమని టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి ధ్వజమెత్తారు. .సోమవారం టిడిపి జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నీతి ఆయోగ్ సూచనలను పక్కన పెట్టి ఎపిల్యాండ్ టైట్లింగ్ యాక్టును అడ్డగోలుగా అమలుకు పూనుకున్న వైసిపి ప్రభుత్వం, ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో మాట మార్చిందన్నారు. భూహక్కు చట్టం అమలైతే, యజమానుదారులు సర్వహక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఒక్కసారి అవకాశమిస్తేనే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డి, మరోఛాన్సిస్తే అథోగతేనని మండిపడ్డారు. వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ఓటర్లు నడుంబిగించి, రాష్ట్రాన్ని ప్రజల భవిష్యత్‌ను కాపాడాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి..

భ్రమలు తప్ప భరోసా ఏదీ ?

నిర్వాసితులకు పరిహారం, పునరావాస కల్పనకు నిధులు విడుదలచేసి, నిర్మాణానికి సరిపడా నిధులు ఇస్తామని మాటమాత్రంగానైనా అనలేదు. టిడిపి అధినేత చంద్రబాబు స్టీల్‌ప్లాంట్‌పై నోరు విప్పలేదు. ముఖ్యమంత్రిగా వున్న కాలంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా నిధులు కేటాయించని ఆయన కూటమి అధికారంలోకి వస్తేనే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తవుతుందని మళ్లీ నమ్మించాలని చూశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేస్తుందన్నట్లు ఆయన ప్రసంగం సాగింది తప్ప ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని కాలుష్య సమస్య, ఎన్ఎఓబి నిర్వాసితుల సమస్యకు పరిష్కారం, సుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ, తాడి తరలింపు, యువతకు ఉపాధి వంటి అంశాలను సభలో చంద్రబాబు ప్రస్తావించలేదు.

మోసం చేసిన మోడీ, బాబు

రైతులు గురించి మాట్లాడిన మోడీ ఆ రైతులకు జీవనాధారమైన సుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ విషయాన్ని ప్రస్తావించకపోవడం రైతులను మోసగించడం తప్ప మరొకటి కాదన్నారు. పేదరికం, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకుండా రామమందిరం నిర్మాణాన్ని విజయంగా చెప్పుకోవడం బాధ్యతా రహితంగా మాట్లాడడమే అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికడతామని ఎన్నికల సభల్లో ప్రసంగించడాన్నిబట్టి మత విద్వేషాలను రెచ్చగొట్టి లబ్ధిపొందడానికి బిజెపి పథకం ప్రకారం వ్యవహరిస్తుందని అర్థమవుతోందని అన్నారు. ప్రజలు అప్రమత్తమై బిజెపి అభ్యర్థి సిఎం.రమేష్‌ను, ఆ పార్టీకి మద్దతు ఇస్తున్న టిడిపి, జనసేన పార్టీలను, వినాశకర వైసిపిని ఓడిరచడం ద్వారా దేశ ఐక్యతను,మత సామరస్యాన్ని కాపాడుకోగలమన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం గాజువాక నియోజక వర్గంలో ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడును గెలిపించాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు ప్రలోభాల ఎర

పోలీసులు తెలిపారు.

అనకాపల్లిలో తొలిరోజు ప్రశాంతం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అనకాపల్లి జిల్లాలో తొలి రోజు సోమవారం ప్రశాంతంగా సాగింది. 12 వేల మంది ఉద్యోగులకుగాను 5126 మంది తొలిరోజు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

వైసిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి 32వ వార్డు వైసిపి అధ్యక్షుడు మూలే రామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రెండోరోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దక్షిణ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ జాన్ వెస్లీ, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు మండుటెండను సైతం లెక్కచేయకుండా స్థానిక నేతలు, మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. దక్షిణ వైసిపి అభ్యర్థిగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సురపతి అప్పన్న, కొట్నాల రమేష్, యూత్ ప్రెసిడెంట్ కోటి, బంగారమ్మ, దేవా, బాబుల శ్రీను, గరికిన ఎల్లాజీ, భానుమూర్తి, కొణతాల కృష్ణవేణి, యలమశెట్టి లక్ష్మి పాల్గొన్నారు.

చెస్ అసోసియేషన్ అధ్యక్షునిగా బాబూరావు

విశాఖపట్నం : ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆర్.బాబూరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి మణికంఠరావు తెలిపారు. సోమవారం జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

BEFORE THE HONORABLE COURT OF IV ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT VISAKHAPATNAM
O.S. 54 /2023

Between:
Mr. Ghanshyam Sharma . . . Plaintiff
And:
1. Mrs Shaista Mohammed Yusuf Batatawala
2. Mohammed Yusuf Abdul Gani Batatawala
3. Mr. Mohammed Yahya Abdul Gani Batatawala
4. Union Bank of India (formerly Andhra Bank) Dwaraka Nagar, Visakhapatnam, represented by its Manager.

. . . Defendants

Defendant No. 3 :
Mohammed Yahya Abdul Gani Batatawala @ Mohammed Yahya Abdul Gani, S/o. Abdul Gani Haji Ismail, Muslim, Aged about 42 years, Business, D.No. 28-3-9, Krishna Towers, Behind Bommana Brothers, Jagadamba Junction, Visakhapatnam, Mob. No. 9867229117.

Please take notice that the above suit filed by the plaintiff against you and other defendants, stands posted to **18-06-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by **10.30 A.M.**, failing which the matter will be decided exparte in your absence.

Hearing Date: 18-06-2024
(By Order of the Court)
Md.Habeebullah, Smt. V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C.Sanni Babu, M. Naga Rani, M.P. Shruthi, K. Rama Lakshmi, SK.Neelufur, ADVOCATES
"Basith Villa", D.No.13-28-6, Maharanipeta, Visakhapatnam- 530002, Mob: 9849296658.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGEAT: BHEEMUNIPATNAM
O.S.266/2022

Between:
Smt. V.J. Jaya Kumari ...Plaintiff
And:
Sri Kothapalli Srinivas Chakravarthy ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Sri Kothapalli Srinivas Chakravarthy, S/o. K. Satyanarayana, R/at. D.No.608, B4, Vaisakhi Skyline Apartments, GITAM Medical College Road, Yendada,Visakhapatnam-530045.

Take notice that the above suit is filed against you by the plaintiff in the above Court for against the defendant for recovery of amount on the strength of promissory note. As you are intentionally avoiding service of summons, the Hon'ble Court was pleased to order issuance of summons by way of paper publication. You are hereby summoned to appear before the above mentioned Court on **13-05-2024at 10:30 A.M** in person or through an Advocate duly instructed to answer all the material questions relating to the above suit or else the matter will be heard and determined in your absence.

Y. CHINNAYYA DORA (YCD)
M/s. SARADHI &
Y. CH. DORA CHAMBERS OF LAW
Advocates, Visakhapatnam,
Cell: 9848763339.

BEFORE THE HONORABLE COURT OF IV ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT VISAKHAPATNAM
I.A.No. 214 / 2023 in O.S. 54 /2023

Between:
Mr. Ghanshyam Sharma . . . Petitioner/Plaintiff
And:
5. Mrs Shaista Mohammed Yusuf Batatawala
6. Mohammed Yusuf Abdul Gani Batatawala
7. Mr. Mohammed Yahya Abdul Gani Batatawala
8. Union Bank of India (formerly Andhra Bank) Dwaraka Nagar, Visakhapatnam, represented by its Manager.

.. Respondents/Defendants

Respondent No. 3 :
Mohammed Yahya Abdul Gani Batatawala @ Mohammed Yahya Abdul Gani, S/o. Abdul Gani Haji Ismail, Muslim, Aged about 42 years, Business, D.No. 28-3-9, Krishna Towers, Behind Bommana Brothers, Jagadamba Junction, Visakhapatnam, Mob. No. 9867229117.

Please take notice that the above I.A. 214/2023 filed by the petitioner/plaintiff in the above suit, against you and other respondents/defendants, stands posted to **18-06-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court by **10.30 A.M**, failing which the matter will be decided exparte in your absence.

Hearing Date: 18-06-2024
Hearing Date: 18-06-2024
(By Order of the Court)
Md.Habeebullah, Smt. V.Usha Rani, S.M.Zahurullah, Asfiya Mohammed, B.Kumar Swamy, B. Venkatesh, C.Sanni Babu, M. Naga Rani, M.P. Shruthi, K. Rama Lakshmi, SK.Neelufur, ADVOCATES
"Basith Villa", D.No.13-28-6, Maharanipeta, Visakhapatnam- 530002, Mob: 9849296658.

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, - CUM- DISTRICT JUDGE AT VIZIANAGARAM
M.O.P. No. 544/2023

Between:
Alluri Dhanush Varma ......Petitioner
AND:
Nanepalli Phani Bhushana Rao and others ......Respondents
To
R-1 Nanepalli Phani Bhushana Rao, S/o Venkata Ramana, aged about 45 years, Hindu, Driver of the Orange travel bus, Bearing No. PY-01-CS-3408, Residing at Santa Nagar, Gajuwaka, Visakhapatnam District.

NOTICE

Please take notice that the above O.P., stands posted to **23-05-2024** for notice to the 1st respondent. You should appear in person or through an advocate at **10-30 AM** on the above said date in the above court.

If you not appear on the said date the above matter will be decided exparte.

P.A.N. Raju
Advocate for the petitioner,
Vizianagaram

IN THE HONOURABLE COURT OF THE SPECIAL MAGISTRATE-VII AT VISAKHAPATNAM
CC 1941/2023

Between:
M/S. Shriram Transport Finance Company Ltd., Visakhapatnam rep. By its GPA Holder M.Ramana . . . Complainant
And:
Shaik Hameed . . . Accused
To
Accused:
Shaik Hameed, S/o. Shaik Babji, D/No. 57-27A-15, Ganesh Nagar, Industrail Estate, Near Honda Showroom, Visakhapatnam- 530007.

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED

Whereas, the above named complainant has filed the above matter against you for the offence punishable under Section 138 of N.I Act. Thus the matter is posted for Judgement on 28-03-2024, you have been continuously absent and there was no representation on your behalf and thereby Honourable Court has issued NBW Warrant against you on Dt. 08-04-2024. This proclamation is made as directed vide order dated: 19-04-2023 by Honourable Court. Therefore, you are hereby required to appear before the Honourable Court on **09-05-2024 at 10:30 a.m.,** failing which you will be treated as an Absconder and the matter will be proceeded further in your absence.

(BY ORDER OF THE COURT)
Sri THOLADA RAMU, Advocate,
Venkateswara Metta, Allipuram, Visakhapatnam.

FORMAT C-1
(for Candidate to Publish in Newspapers, TV)
DECLARATION ABOUT CRIMINAL CASES
(As per the Judgement Dated 25th September Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest & Ors. Vs. Union of India)

Name and address of Candidate : **MARADANA JAGGUNAUDU** S/o.**LATE JAGANNADHAM** aged 58 years, resident of. D.NO. 71-31-634/1, GANDHIGRAM, VISAKHAPATNAM-530005,
Name of the Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST) CPI(M)**
Name of Election : **Andhra Pradesh Legislative Assembly**
Name of Constituency : **25 Gajuwaka**

I **MARADANA JAGGUNAUDU** S/o.**LATE JAGANNADHAM** aged 58 years, resident of. D.NO. 71-31-634/1, GANDHIGRAM, VISAKHAPATNAM-530005, a candidate for the above mentioned election, declare for public information the following details about my Criminal antecedents:

Sl. No	Pending Criminal Cases			Details about cases of Conviction for criminal offences	
	Name of Court	Case No and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Nameof Court & date (s) of order(s)	Description of offence(s) & punishment imposed
1.	**VIII AMMCOURT GAJUWAKA**	**FIR No. Cr.No.285/2014 of Gajuwaka Police Station, and case no. 74/2017 of VIII AMM Court Gajuwaka**	**U/S353,188, RW 34 IPC Protest Dharna**	Not Applicable	Not Applicable
2.	**II ACMM VSP**	**FIR No. Cr. No.19/2018 of Maharanipeta Police Station, VSP and CC 2542/2020 II ACMM vsp,**	**U/S143,188/341, 336 RW 34 IPC Protest Dharna**	Not Applicable	Not Applicable
3.	**Pending Investigation**	**FIR No. Cr. No.118/2023 of MVP Police Station, VSP**	**U/S142,341,353 IPC Protest Dharna**	Not Applicable	Not Applicable

In the case of election to Council of States or Election to Legislative Council by MLAs mention the Election Concerned in place of Name of Constituency.

MARADANA JAGGUNAUDU, S/o.**LATE JAGANNADHAM**
25 Gajuwaka Legislative Assembly Constituency Candidate

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 53వ వార్డు పరిధి జాకీర్‌హుస్సేన్‌నగర్‌కు చెందిన పలువురు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యాన వైసిపిలో చేరారు. బిర్లా కూడలిలోని బొత్స స్క్వేర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వారికి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైసిపి విజయానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, రొంగలి జగన్నాథం, గుజ్జు వెంకటరెడ్డి, అమర్‌రెడ్డి, వల్లి, రామలక్ష్మి, షేక్ నభి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో కేకె రాజు

సంక్షేమం పేరుతో రాష్ట్రం దివాళా : భీశెట్టి

ప్రజాశక్తి-సీతమ్మధార : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దివాళా తీయించారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆరోపించారు. విశాఖ నగర పరిధి శ్రీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా తాను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించానని, రాయలసీమలో కూడా కూటమికి ప్రజలు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రాజధాని, పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులను జగన్మోహన్‌రెడ్డి పట్టించుకోకుండా ప్రజల్ని తప్పుదోవ పట్టించారని విమర్శించారు. ఉత్తరాంధ్రలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని, కొత్త పరిశ్రమలు రాలేదని,ఉన్న పరిశ్రమలు మూతపడ్డాయని, యువత ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్ఎస్ఎన్.మూర్తి, దండా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల కెఎ.పాల్ ప్రచారం

ప్రజాశక్తి -తగరపువలస : ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కెఎ.పాల్ సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కుండ గుర్తుపై ఓటు వేసి విశాఖ ఎంపీగా, గాజువాక ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటుపరం కాకుండా కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

మృత్యుంజయస్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఆరిలోవ : చినగదిలిలోని పోలమాంబ కాంప్లెక్స్‌లో ఉన్న అంబికా సమేత మృత్యుంజయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. సదాశివునికి జి.శ్రీహరి దంపతులు, భక్తులు రుద్రాభిషేకం చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అరటికట్ల శ్రీను దంపతులు, భక్తులు విశ్వకర్మ వ్రతం జరిపారు. వీర వెంకట సత్యనారాయణ స్వామికి అరసవల్లి ఈశ్వరరావు దంపతులు, భక్తులు సత్యనారాయణ వ్రతం జరిపారు. పురోహితులు నగేష్ శర్మ, ప్రభాస్ పూజలు జరిపారు. మధ్యాహ్నం పూజలో పాల్గొన్న దంపతులకు, పేదలకు వానపల్లి అప్పారావు నేతృత్వంలో అన్నదానం ఏర్పాటుచేశారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డు పరిధి బుల్లయ్య కాలేజీ వద్ద జెసిఎస్ కన్వీనర్ కర్రి మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఉత్తర నియోజక వర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, కాయల సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖ, అనకాపల్లి
మంగళవారం
7 మే 2024

కలం మాట



ఓటే నీ భవిత!

ఓటు
నీ చేతిలో ఆయుధం
బ్రహ్మాస్త్రం
నీ తలరాతను మారుస్తది
నీ బతుకు
బంగారం చేయగలదు
బజారు పాలూ చేయగలదు
ఉపాధి ఇవ్వగలదు
ఉన్న ఉపాధే పీకేయగలదు
అంతా నీ చేతిలోనే..

ఆయుధం సరిగా వాడితే వేట
చేతకాకపోతే కోత
కత్తితో వేటాడవచ్చు
నీ పీకా కోసుకోవచ్చు
అంతా నీ వాడకంలోనే...

అక్క, అన్న, బావ, తమ్ముడు
అనుకుంటూ నీ చుట్టూ
ఓటు కోసం తిరుగుతున్నడు
నీ మీద కపటప్రేమ కురిపిస్తున్నడు

కులం, మతం, బంధుత్వం పేరున
ఓట్లు దండుకుంటున్నడు
అడ్డంగా దోచుకున్న డబ్బుతో
ఓట్లు కొంటున్నడు,

మందు, ముక్క ఇస్తున్నడు
చీరలు, సారెలు పంచుతున్నడు
గుడి కడతనంటున్నడు
రోడ్డేస్తనంటున్నడు
అరచేతిల వైకుంఠం చూపిస్తున్నడు..

వాడి బుట్టలో పడితే
నీ బతుకు బూడిదే
నీ ఆత్మగౌరవానికి
రేటు కట్టనివ్వకు
వాడుకో నీ ఆయుధాన్ని
వజ్రాయుధంలా
మార్చుకో నీ భవిష్యత్తును.

- ఎ. అజ శర్మ,
మొబైల్ : 94900 98790



విశాఖను గంజాయికి అడ్డాగా మార్చేశారు!

- ఎన్నికల ప్రచారంలో టిడిపి పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు



ఎన్నికల ప్రచారంలో భాగంగా టీ షాప్ దగ్గర టీ కాస్తున్న గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : విశాఖ ప్రాంతాన్ని గంజాయికి అడ్డాగా వైసిపి ప్రభుత్వం మార్చిందని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు ఆరోపించారు. జివిఎంసి 91వ వార్డు పరిధి రామకృష్ణనగర్, నేతాజీవీధి, స్టేషన్‌రోడ్డు, గోపాలపట్నం, బిఆర్‌టిఎస్ రోడ్డు ప్రాంతాల్లో కార్యకర్తలు, నాయకులతో కలిసి గణబాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రశాంతమైన మహా విశాఖ నగరాన్ని వైసిపి పాలనలో భూదందాలకు అడ్డాగా మార్చారని, హత్యా రాజకీయాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం టిడిపి ప్రభుత్వంలోనే జరిగాయన్నారు. ప్రజలపై చెత్త పన్ను వేసిన ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా ఎం.శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సంగ్రామం



ఇంకెన్నాళ్లీ భారం!



అగనంపూడి టోల్‌గేట్

ప్రపంచబ్యాంకు నిబంధనలను తలొగ్గి, పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ప్రజలు, వాహనదారులపై మోయలేని భారాన్ని మోపుతున్నాయి. జాతీయ రహదారుల నిర్మాణానికి వెచ్చించి వ్యయాన్ని వాహనదారుల నుంచి వసూలు చేసేందుకు ఏర్పాటు చేసిన టోల్‌గేట్‌లు గుదిబండలా మారుతున్నాయి. నిర్దేశించిన వసూళ్లు, గడువు పూర్తయినా నిబంధనలకు విరుద్ధంగా ఏళ్లతరబడి కొనసాగుతూనే ఉన్నాయి. గ్రేటర్ విశాఖ నగర పరిధిలో ఉన్న అగనంపూడి టోల్‌గేట్ 27ఏళ్లకు పైగా ప్రజలు, వాహనదారుల జేబులను గుల్ల చేస్తోంది.

- 27ఏళ్లకు పైగా తిష్టవేసిన అగనంపూడి టోల్‌గేట్
- నిబంధనలకు విరుద్ధంగా నేటికీ టోల్‌ట్యాక్స్ వసూళ్లు
- ప్రజలు, ప్రజాసంఘాల ఆందోళన పట్టని అధికారులు
- ఓట్ల రాజకీయానికి వాడుకుంటున్న వైసిపి, టిడిపి
- పలుసార్లు సిపిఎం, అనుబంధ సంఘాల పోరాటాలు

ప్రకాశక్తి-ఉక్కునగరం

జివిఎంసి పరిధిలో నిబంధనలను విరుద్ధంగా, ప్రజలు, వాహనదారులకు గుదిబండలా కొనసాగుతున్న అగనంపూడి టోల్‌ప్లాజా ఎత్తేయాలన్న డిమాండ్ మరోసారి ఊపందుకుంటోంది. అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి రాష్ట్ర ప్రభుత్వం రూ.63 కోట్ల రుణం తీసుకుని పనులు పూర్తిచేసింది. ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు తలొగ్గి, రోడ్డు నిర్మాణ వ్యయాన్ని ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు, వాహనదారుల నుంచి వసూలుకు ప్పట్లో టిడిపి హయాంలో 1997లో అగనంపూడి వద్ద జాతీయ రహదారిలో టోల్‌గేట్ ఏర్పాటు చేశారు. 1998నుంచి వాహనదారుల నుంచి టోల్‌ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ మార్గంలో ప్రయాణించే బస్సుల్లోని ప్రయాణికులను నుంచి కూడా టిక్కెట్లలో కలుపుకుని ముక్కుపిండి వసూళ్లు ప్రారంభించారు. 2001 నవంబర్ 30 వరకు ఆర్‌అండ్‌బి నిర్వహణలో ఉన్న టోల్‌ప్లాజాను తర్వాత నేషనల్ హైవే అథారిటీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. టోల్‌ప్లాజా ప్రారంభించిన మొదటి ఐదేళ్లలోనే రోడ్డు నిర్మాణ వ్యయమంతా వసూలైంది. అయినా నేటికీ దీన్ని కొనసాగిస్తున్నారు. దీనిపై గాజువాక బార్ అసోసియేషన్ హైకోర్టును ఆశ్రయించగా, వెంటనే టోల్‌గేట్‌ను తొలగించాలని కోర్టు అదేశించింది. ఈ మేరకు అగనంపూడి టోల్‌గేట్‌ను మూసేసి, పరవాడ మండలం సాలపువారిపాలేనికి తరలించారు. దీంతో ఈప్రాంత ప్రజలు, వాహనదారులు ఊపిరిపీల్చుకున్నా, ఆ సంతోషం ఎన్నాళ్లో నిలవలేదు. హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేషనల్ హైవే అథారిటీ స్టే తెచ్చుకోవడంతో మూడునెలలు తిరక్కుండానే అగనంపూడిలో టోల్‌ప్లాజాను పున:ప్రారంభించారు.



అగనంపూడి టోల్‌గేట్ వద్ద ఎత్తేయాలని సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఆందోళన(ఫైల్)


ప్రజాందోళన పట్టని అధికారులు, పాలకులు

సుప్రీంకోర్టు స్టేతో అగనంపూడి టోల్‌గేట్ కార్యకలాపాలను ప్రారంభించడంతో ప్రజలు, ప్రజాసంఘాలు, వాహనదారులు పెద్దఎత్తున ఆందోళనలు, నిరసనలు చేపట్టినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. సిపిఎం, అనుబంధ సంఘాలు ప్రత్యక్ష పోరాటం చేసినప్పటికీ స్పందన లేదు. ప్రధాన రాజకీయపార్టీలు ఈ అంశాన్ని ఎన్నికల అజెండాగా మార్చుకుని, ఓట్ల రాజకీయాలు కూడా చేశాయి.

నిబంధనలకు విరుద్ధంగా నేటికీ నిర్వహణ

ఐదేళ్లలోనే అనుకున్న మొత్తం వసూలైనప్పటికీ అగనంపూడి టోల్‌గేట్ నేటికీ కొనసాగిస్తున్నారు. జివిఎంసికి వెలుపల ఏర్పాటుచేసిన టోల్‌గేట్, 2005లో నగర పరిధిలోకి వచ్చిన తర్వాత కూడా నిబంధనలకు విరుద్ధంగా దీన్ని కొనసాగిస్తున్నారు. దీంతో నగరపరిధిలోని ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతాన్ని సొంత వాహనాలు, బస్సుల్లో వెళుతున్న వారు సైతం టోల్‌ట్యాక్స్ కట్టక తప్పడం లేదు. నగర పరిధిలోనే నివాసముంటున్న స్టీల్‌ప్లాంట్, ఫార్మా, ఇతర కంపెనీలు, సంస్థల ఉద్యోగులు విధి నిర్వహణకు, పొరుగు ప్రాంతాలకు వెళ్లాలంటే టోల్‌గేట్‌ను దాటే క్రమంలో రోజూ అటూ, ఇటూ రెండువైపులా ట్యాక్స్ భారం పడుతోందని ఆవేదన చెందుతున్నారు. మరోవైపు అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు వెళ్లే నాలుగు లైన్ల జాతీయరహదారి ప్రాజెక్టు పూర్తికావడం, అక్కడ కూడా టోల్‌ప్లాజాను ప్రారంభించిన నేపథ్యంలో అగనంపూడి టోల్‌గేట్‌ను ఇప్పటికైనా ఎత్తేయాలని నగరవాసులు ఎంతగా మొరపెట్టుకున్నా పట్టించుకునే దిక్కులేదు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, నేషనల్ హైవే అథారిటీ దీనిపై దృష్టి పెట్టి, గడువు దాటినా కొనసాగుతున్న అగనంపూడి టోల్‌గేట్‌ను ఎత్తేయాలని డిమాండ్ చేస్తున్నారు.

టోల్‌గేట్ కొనసాగింపు దారుణం



గ్రేటర్ విశాఖ నగర పరిధిలో కొనసాగుతున్న అగనంపూడి టోల్‌గేట్ తొలగించాలని ఎన్నోసార్లు జివిఎంసి పాలకమండలి సమావేశాల్లో ప్రస్తావించా. నగర మేయర్‌కు, కమిషనర్‌కు లేఖ రాసాను. 2005లో టోల్‌గేట్ ప్రాంతం జివిఎంసిలో విలీనం కావడంతో నిబంధనల మేరకు నగర పరిధిలో ఉండకూడదని పలుమార్లు ప్రశ్నించినా స్పందన లేదు. 2019లో నేషనల్ హైవే అథారిటీ సుప్రీంకోర్టులో స్టే తెచ్చుకుని కొనసాగిస్తున్న నేపథ్యంలో న్యాయపరంగానే దీన్ని తొలగించేందుకు ఎటువంటి చర్యలు లేకపోవడం విచారకరం. టోల్‌గేట్ ఆవిర్భావం నుంచి నేటివరకు నిరాటంకంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. నేడు సగటున రోజుకు రూ.20లక్షలు చొప్పున టోల్‌ట్యాక్స్ వసూళ్లతో గడచిన 27ఏళ్లలో ప్రజలు, వాహనదారులను నిలువుదోపిడి చేశారు. కేంద్రప్రభుత్వ దన్నుతో కొనసాగు తున్న టోల్‌గేట్ ఎత్తేయకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తాం.

- డాక్టర్ బి.గంగారావు,
జివిఎంసి 78వ కార్పొరేటర్ (సిపిఎం)

క్రైస్తవులతో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-యంత్రాంగం

వేపగుంట : పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలను గెలిపించాలని కోరుతూ 52వ వార్డులో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ప్రచారం నిర్వహించారు. క్రైస్తవ సోదరులు, ఎన్ఎడి, యుసిసి సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేశారు. ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి పీలా రమాకుమారి ముఖ్య అతిథిగా హాజరై నియోజకవర్గంలో 18 నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఆనంద్‌కుమార్‌కు మద్దతుగా క్రైస్తవ సోదరులు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.కృష్ణ, జియ్యాని మారుతి పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

గోపాలపట్నం : జివిఎంసి 91, 92వ వార్డుల పరిధిలో మంగళవారం నిర్వహించే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని వైసిపి నాయకులు బెహరా భాస్కరరావు పిలుపునిచ్చారు. మేఘాద్రిగెడ్డ శ్రీ ఆంజనేయ స్వామి గుడి నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. 91, 92 వార్డుల కార్యకర్తల సమావేశం సోమవారం బెహరా భాస్కరరావు ఇంటిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ర్యాలీలో వైసిపి శ్రేణులతంతా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు వైసిపి అధ్యక్షులు గొర్లె అప్పలస్వామినాయుడు, గేదెల మురళీకృష్ణ పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశం లో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

బిజెపి తొత్తులను చిత్తుగా ఓడించండి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : బిజెపిని, దాంతో అంటకాగిన టిడిపి, జనసేన, వైసిపిలను చిత్తుగా ఓడించాలని ఎలమంచిలి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తనకాల అనంతరావు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని మోసాయిపేట, చౌడపల్లి, రామన్నపాలెం, అచ్యుతాపురం గ్రామాల్లో కాంగ్రెస్, సిపిఎం, ఇతర ఇండియా బ్లాక్ పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అనంతరావు మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి, లక్షల కోట్లు అప్పులు చేసి దివాలా తీసేలా అవినీతి, అక్రమాలు, అరాచకాలతో పాలన సాగించిన జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఏ రకమైన ఎజెండా లేకుండా, తెలుగుదేశం పల్లకి మోయడానికి ఆవిర్భవించిన జనసేనకు బుద్ధి చెప్పాలన్నారు. వైసిపి, టిడిపి కూటమిల్లో ఎవరికి ఓటేసినా అది బిజెపికి చేరుతుందని, కేసుల భయంతో రెండు పార్టీలు కమలం పార్టీకి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎలమంచిలి ఎమ్మెల్యేగా తనను, అనకాపల్లి ఎంపీగా వేగి వెంకటేష్‌ను హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్రిఅప్పారావు, బుద్ధ రంగారావు, కాండ్రేగుల రామా సదాశివరావు, రొంగలి రాము, కె సోమనాయుడు, ప్రజాతంత్ర మహిళా ప్రతినిధి ఆర్ లక్ష్మి, డిసిసి ఉపాధ్యక్షులు పి ఆదిమూర్తి, బి పెంటారావు, కాకి లక్ష్మి, నేమాల లత, తుట ధనలక్ష్మి పోలార్పు లక్ష్మి, , పొట్నూరి చిన్నారి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి అనంతరావు

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణతో గాజువాక అభివృద్ధి



తోకాడలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గునాయుడుకు సాదర స్వాగతం

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణతోనే గాజువాక నియోజకవర్గం అభివృద్ధి ముడిపడిఉందని, విశాఖ ఉక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇండియా ఫోరం బలపరిచిన గాజువాక నియోజవర్గం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని తోకాడ, గాజువాక ఆటోనగర్, స్వతంత్రనగర్, కుంచుమాంబ కాలనీల్లో జగ్గునాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తోకాడలో ఉన్న 22 'ఎ' సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటుపరం కాకుండా ఉంటేనే గాజువాక ఆటోనగర్‌కు వర్క్ ఆర్డర్లు రావడానికి అవకాశాలు ఉంటాయని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్మడానికి చూస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి. రాష్ట్రంలోని తెలుగుదేశం, వైసిపి మద్దతు తెలుపుతున్న విషయాన్ని ఓటర్లు గమనించాలని కోరారు. కేంద్రంపై పోరాడే సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, నాయకులు అరుణ, చిట్టిబాబు, రమేష్ పాల్గొన్నారు.

సిపిఎం గెలుపు కోరుతూ ఫ్లాష్‌మాబ్

ఇండియా ఫోరం బలపర్చిన గాజువాక నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు గెలుపు కోరుతూ చినగంట్యాడ జంక్షన్, కుంచుమాంబ కాలనీ, బీసీ రోడ్డులో సోమవారం విద్యార్థులు ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి జగ్గునాయుడును గెలిపించాలని, సిపిఎం పోరాటాలు, ఎర్రజెండా ఎగరాలని, పలు పాటలతో ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. 'జగ్గునాయుడు గెలుపుతో స్టీల్‌ప్లాంట్ రక్షణ' అనే పాట ప్రజలను ఆకట్టుకుంది.



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సిపిఎం కళాకారులు, యువత ఫ్లాష్‌మాబ్

ప్రణాళికాబద్ధంగా దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి



38వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ, కూటమి శ్రేణులు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: ప్రణాళికాబద్ధంగా విశాఖ దక్షిణ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. సోమవారం 38వ వార్డు కనకమహలక్ష్మి టెంపుల్ రోడ్డు, సీతారామస్వామి టెంపుల్ రోడ్, టౌన్‌హాల్ రోడ్, పప్పుల వీధి,గాంధీ బొమ్మ, సోల్జర్ పేట, చర్చి రోడ్, పోలీస్ స్టేషన్ రోడ్, కురుపాం మార్కెట్ రోడ్డు, వసంతరావు వీధి, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, ఘోషా హాస్పిటల్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నగరం నడిబొడ్డున ఉన్నప్పటికీ, అభివృద్ధిపరంగా వెనుకబడి ఉన్న దక్షిణ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు వచ్చే ఎన్నికల్లో కూటమి బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గాజుగ్లాస్ గుర్తుపైనా, అలాగే విశాఖ ఎంపీగా టిడిపి అభ్యర్థి శ్రీభరత్‌ను సైకిలు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నేతు మెలపల్లి సతీష్, దేవి, లక్ష్మణరావు, శ్రీకాంత్, టిడిపికి చెందిన స్థానిక కార్పొరేటర్ గోడే విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ నరసింహాచారి, సారిపల్లి జ్యోతి, మజ్జి త్రినాథ్, భూమి రెడ్డి, చంద్రరావు, వెంకటప్పరావు, మూర్తి, బిజెపి వార్డు అధ్యక్షులు వాసుపల్లి రామారావు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలను కలిసిన స్వతంత్ర అభ్యర్థి గుంటూరు

ప్రజాశక్తి-సబ్బవరం

పెందుర్తి నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి కావాలంటే తనను గెలిపించాలని పెందుర్తి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి గుంటూరు వెంకట నరసింహారావు అన్నారు. మండలంలోని వంగలి గ్రామంలో సోమవారం ఆయన ఉపాధి కూలీలను కలిసి ఓటును అభ్యర్థించారు. ఆదివారం సబ్బవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఎన్నికల బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. తాను గత 40 ఏళ్లుగా పలు రాజకీయ పార్టీలలో వివిధ పదవులను చేపట్టి ప్రజాసేవలో అపారమైన అనుభవం ఉందని చెప్పారు. మే 13న జరుగు ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు భారతి, మారుతి సాయి ప్రియ, సాయి పూజిత, మనోహర్, ముఖేష్, అవినాష్, రవికుమార్, జ్యోతి, వరలక్ష్మి, అనిల్, అనిరుద్ధ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రశాంతతను దెబ్బతీస్తున్న బిజెపి అభ్యర్థి సిఎం.రమేష్

ప్రజాశక్తి-కె.కోటపాడు : ప్రశాంతతకు మారు పేరైన అనకాపల్లి జిల్లాలోనూ, కె.కోటపాడు మండలాల్లోనూ బిజెపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సిఎం.రమేష్ అల్లరి మూకలను తీసుకొచ్చి రౌడీయిజంతో అల్లర్లు సృష్టిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి రొంగలి ముత్యాలనాయుడు, ప్రజా సంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేవుడు విమర్శించారు. సోమవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎలాగైనా గెలవడం కోసం బిజెపి అభ్యర్థి రమేష్ జిల్లాలోని ప్రజల మధ్య గొడవలు సృష్టించడం దారుణమన్నారు. పదేళ్ల కేంద్ర బిజెపి, మోడీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, కడప స్టీల్‌ప్లాంట్, విశాఖ రైల్వే జోన్, వెనుకబడి ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ వంటివి విభజన హామీలను అమలు చేయకుండా ఎపికి అన్ని విధాలుగా అన్యాయం చేసిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని అమిత్ షా, మోడీ ప్రటించారని గుర్తు చేశారు. అటువంటి బిజెపి, ఆ పార్టీ బలపరిచిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గాడి ప్రసాద్, రైతు సంఘం నాయకులు వనుము సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపుతున్న సిఎం.రమేష్

చోడవరం : బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ప్రశాంతమైన అనకాపల్లి జిల్లాలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తెర లేపుతున్నారని వైసిపి నాయకులు, న్యాయవాది ఆడారి కిషోర్‌కుమార్ ఆరోపించారు. చోడవరంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల చోడవరంలో జీఎస్టీ అధికారులపై జులుం ప్రదర్శించిన రమేష్, శనివారం తారువ గ్రామంలో అలజడి సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని విమర్శించారు. తారువ గ్రామ ప్రజల అంతుచూస్తానని ఇటీవల దేవరాపల్లి బహిరంగ సభలో ఆయన బెదిరింపులు దిగారన్నారు. జిల్లాలో ఉన్న ఫార్మాసిటీ కంపెనీలో తన హవా కొనసాగించడానికి, ఈ ప్రాంత భూములను కబ్జా చేయడానికి సీఎం రమేష్ ఇక్కడ పోటీ చేస్తున్నాడని ఆరోపించారు. దీనిని గమనించి ఆయన్ను ఓడించాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏడవక సత్యారావు, సీఎంఎస్ ఛైర్మన్ పల్లా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సర్వీసుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో ఎన్నికల విధుల్లోనూ, అత్యవసర సర్వీసులలో ఉన్న ఉద్యోగులు తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా తప్పక వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 6, 7, 8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో సౌకర్యం కలిగించినట్లు చెప్పారు.

FORMAT C-1
(For candidate to publish in Newspapers, TV)
DECLARATION ABOUT CRIMINAL CASES
(As per the judgment dated 25" September, 2018, of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Name and address of candidate : **ILLA RAMA GANGADHARA RAO,** S/o.(late) Subbarao, R/o. D.No.1-3-45,Gandhinagar, Anakapalle, Anakapalle District-531001.
Name of political party : **INDIAN NATIONAL CONGRESS (INC)**
(Independent candidates shouldwrite "Independent" here)
Name of Election : **General Elections HOM/APLA-2024**
Name of Constituency : **30 - ANAKAPALLE ASSEMBLY CONSTITUENCY**

I, **Illa Rama Gangadhara Rao,**(nameofcandidate), acandidate for the above mentionedelection, declare for publicinformationthe following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases:

Sl. No.	Name of Court	Case No. And Dated	Status of Cases (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Not Appli cable	Cr No. 181/ 2016 pending with Anakapalle Town Police Station	Under section 452, 354B, 509, 324, 427, 323 r/w 34 of IPC	For alleged offences received 41A notice by SHO, Anakapalle Town P.S. in an implication by ChallapalliManasa Devi and others, for supporting one poor widow woman namely Chavitina Ramanamma from illegal eviction from her house by aforesaid trespassers/ complainant in year 2016.
2.	Not Appli cable	Cr No. 255/ 2023 pending with Anakapalle Town Police Station	Under section 324, 323 r/w 34 of IPC	For alleged offences which is pending investigation as per the information given by SHO of Anakapalle Town Police Station and same is disclosed as an abundant caution

(B) Details about cases of conviction for criminal offences.

Sl No	Name of Court & date(s)of order(s)	Description of offence(s) & Punishment imposed	Maximum Punishment Imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concern edinplace of name of constituency.

sd/- ILLA RAMA GANGADHARA RAO,
30 - ANAKAPALLE ASSEMBLY CONSTITUENCY

కాంగ్రెస్ అభ్యర్థి జగతా విస్తృత ప్రచారం



కళాసీలను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి జగతా శ్రీనివాస్

ప్రజాశక్తి- వడ్డాది

సిపిఎం, సిపిఐ, ఆమ్మ ఆద్మీ (ఇండియా వేదిక) పార్టీలు బలపర్చిన చోడవరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగతా శ్రీనివాస్ సోమవారం బుచ్చయ్య పేట మండలం, వడ్డాది, ఎల్‌బిపి అగ్రహారం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలను కలిసి హస్తం గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని, ఉపాధి కూలీలకు 400 రూపాయలు ఇస్తామని, గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తోలిన రైతులందరూ టన్నుకు రూ.4000 రూపాయలు చేస్తామని చెప్పారు. సుగర్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేసి రైతులకు అండగా ఉంటామన్నారు. మోదీ ప్రభుత్వంలో రైతులు చెమటోడ్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఆత్మహత్యాలు. చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్వీ నాయుడు, ఈ చిరంజీవి, పినపాత్రుని సాంబశివరావు, పడాల కొండలరావు పాల్గొన్నారు

చోడవరం రూరల్ : చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగతా శ్రీనివాసరావు సోమవారం సాయంత్రం కళాసీలను కలిసి తనకు ఓట్లు వేయాఇన కోరారు. యూనియన్‌కి ఎటువంటి సహాయ సహకారాలు అందించాలన్న అందిస్తానని చెప్పారు. ఆయన వెంట సిపిఎం చోడవరం మండల నాయకులు ఎస్‌వి.నాయుడు ఉన్నారు.

తూతూమంత్రంగా మండల పరిషత్తు సమావేశం

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం తూతూమంత్రంగా జరిగింది. ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించలేదు. ప్రధాన సమస్యలైన తాగునీరు, విద్యుత్తు సమస్యలపై మాట్లాడాలని ఎంపీడీవో కోరారు. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో సమావేశ మందిరంలో కొంతసేపు కూర్చొని మౌనంగానే సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చింతల బుల్లిలక్ష్మి, ఉగ్రోకుల గంగ భవాని, మండల ప్రజా పరిషత్ పర్యవేక్షణ అధికారి జివి రమణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థి భరత్ ప్రచారం

ప్రజాశక్తి - కశింకోట : అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ కసింకోట మండలం బయ్యవరం, విసన్నపేట, రామన్నపాలెం గ్రామాలలో సోమవారం ఉపాధి హామీ పథకం కూలీలను కలిసి తనకు గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, కరక శేషు పాల్గొన్నారు.

అనకాపల్లి : జివిఎంసి 84వ ఇంచార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పలవారి వీధి, యర్ర వారి వీధి, చేపల బజార్, నెయ్యిల వీధిలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఏడువాకుల నారాయణరావు, మాధురినాయుడు, పచ్చర్ల బాబు, పాముల గోపి, నీలేసి గుప్తా పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన మాజీ ఎంపిపి, సర్పంచ్

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఉప ముఖ్యమంతి ముత్యాలనాయుడితో విబేధించి బయటకొచ్చిన మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, వైసిపి నాయకులు అవుగడ్డ రామ్మూర్తినాయుడు, కోటిపల్లి నాయుడుతో పాటు దేవరాపల్లి, మారేపల్లి నుండి 1000 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. దేవరాపల్లిలో ఆదివారం రాత్రి జరిగిన సభలో టిడిపి అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి, బిజెపి ఎంపీ అభ్యర్థి సిఎం.రమేష్ వారికి టిడిపి కండువాలు వేసి ఆహ్వానించారు. కె.కోటపాడు మండలానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్ చల్లా సత్యనారాయణ బిజెపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నాయకులు పైలా ప్రసాదరావు, పీవీజీ కుమార్, బుద్ద నాగజగదీశ్వరరావు, మండల నాయకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శెరఖాన సూర్యనారాయణ, కె.కోటపాడు, చీడికాడ మండలాల అధ్యక్షుడు రొంగలి మహేష్, పోతల చిన్నం నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో పలువురు చేరిక

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం బంగారుమెట్ట గ్రామంలో వైసిపికి చెందిన గ్రామ వాలంటీరీ మీసాల మోహన్‌రావు 30 కుటుంబాలతో కలిసి టిడిపి చేరారు. వారికి టిడిపి అభ్యర్థి కెఎస్‌ఎన్ఎస్.రాజు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, తమరణ దాసు, ఎంపీటీసీ ఎల్లపు జగ్గారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచని అల్లూరి పార్కు

-పట్టించుకోని ప్రభుత్వాలు
-నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి



సమాధుల వద్ద ఊడుతున్న పై కప్పు పెచ్చులు

ప్రజాశక్తి-గొలుగొండ:అల్లూరి సీతారామరాజు సమాధులు ఉన్న పార్క్ అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నాయి. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో అల్లూరి సమాధుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం శోచనీయం. అల్లూరి జయంతి, వర్ధంతి సందర్భంగా భారీ సభలు ఏర్పాటు చేసి అమలుకు నోచుకోని హామీలను ప్రకటించడం తప్ప అవి ఆచరణలోకి రాక ఏ విధమైన అభివృద్ధి కూడా ఇక్కడ కానరాలేదు. ఈ పార్కు నిర్వహణపై నీలి నీడలు అలుముకున్నాయి. ఈ నెల 7న అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం. పాలకుల నిర్లక్ష్యంతో అల్లూరి పార్కు శిథిలంగా దర్శనమిస్తోంది. పార్క్‌ను సందర్శించేందుకు పలువురు పర్యాటకులు కార్తిక మాసం, వేసవి సెలవుల్లో ఎక్కువగా వస్తుంటారు. ఈ ప్రాంతాన్ని పర్యటకంగా తీర్చిదిద్దుతామని నాడు తెలుగుదేశం ప్రభుత్వం, నేడు వైసిపి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేరలేదు. పార్కులో సీతారామరాజు, గంటందొర సమాదుల షెడ్ల పైకప్పులు పెచ్చులూడుతున్నాయి. సందర్శకులు విశ్రాంతి తీసుకునేందుకు చొప్పగడ్డితో నిర్మించిన షెడ్లు శిథిలమవతున్నా పట్టించుకునే నాధుడే లేడు.



శిథిలావస్థలో ఉన్న షెడ్లు

125 రూపేనాణేన్ని విడుదల చేయాలి

సీతారామరాజు ఆయన పేరున కేంద్ర ప్రభుత్వం 125 రూపే నాణాన్ని విడుదల చేయాలి. పార్లమెంటులో అల్లూరి విగ్రహానికి అనుమతులు ఉన్నా ఎందుకు అవకాశం కల్పించడం లేదు. ఆర్థిక పరంగా ఇబ్బందులు ఉంటే ఎన్ని లక్షలు ఖర్చయినా మా జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఖర్చుపెట్టి పార్లమెంట్‌లో విగ్రహం పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం. చిత్తశుద్ధి ఉంటే మాకు అనుమతులు ఇవ్వండి.



పడాల వీరభద్రరావు
అల్లూరి జాతీయ యువజన సంఘం అధ్యక్షులు



ప్రచారం చేపడుతున్న సిపిఎం నేతలు

సిఎం రమేష్‌ను ఓడించాలి : సిపిఎం

ప్రజాశక్తి -కొత్తకోట: ఎన్‌డిఏ కూటమి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్‌ను ఓడించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యం లో సోమవారం చీమలపాడు శివారు కళ్యాణపులోవ. అజయపురం, రొచ్చు పనుకు తదితర గ్రామాల్లో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు, పి.చంద్రయ్య తదితరులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిఎం రమేష్ వంటి పారిశ్రామిక దోపిడీ దారులను అనకాపల్లి పార్లమెంట్‌లో పోటి చేయించి బిజెపి ఎలాగైనా గెలవడం కోసం కిరాయి మూకలను పెట్టి ప్రచారం చేస్తుందన్నారు.ఇప్పటికే జిల్లా లో వేల మంది మూకలను దింపి డబ్బు, మద్యం పంపాకానికి సిద్ధం చేశారని విమర్శించారు. పిల్లలతో ప్రచారానికి పూనుకోవడం ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు.ఇటువంటి వ్యక్తులను పార్లమెంటుకు పంపిస్తే తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని ప్రజలు అర్థం చేసుకోని ఎన్‌డిఎ కూటమిని ఓడించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్‌ఒలకు అవగాహన ఏదీ?

- మాజీ మంత్రి అయ్యన్న

ప్రజాశక్తి-అనకాపల్లిడెస్క్:పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై ఆర్వోలకు సరైన అవగాహన లేదని మాజీ మంత్రి, నర్సీపట్నం ఎన్డీఏ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, పోస్టల్ బ్యాలెట్‌పై ఉద్యోగులకు అవగాహన కల్పించడంలో, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు విఫలమయ్యారన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు.



ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులు

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-నక్కపల్లి:ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. రెండు కార్యాలయాల వద్ద హెల్ప్ డెస్క్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఓటు వేసేందుకు బారులు తీరారు. ఓటింగ్ ప్రక్రియ కొంత ఆలస్యంగా ప్రారంభం కావడంతో ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

అనకాపల్లిడెస్క్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటింగ్ పెసిలిటేషన్ సెంటర్ (పివిసి)ను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రంలో నర్సీపట్నం అసెంబ్లీకి సంబంధించి 2329 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-కొత్తకోట:విశాఖ కంచరపాలెంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రావికమతం మండలం కన్నంపేటకు చెందిన వివాహిత దుర్మరణం చెందింది. దీంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన భూసాల ఉషారాణి (36) భర్త వీరునాయుడు ఇద్దరు పిల్లలతో కలిసి పెందుర్తి సమీపంలో సుజాత నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి బీచ్ వద్ద ఓ పుట్టినరోజు వేడుకలో పాల్గొని సుజాతనగర్ వస్తుండగా కంచరపాలెంలో ప్రమాదవ శాత్తు బైక్‌పై నుంచి రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడింది. దీంతో భర్త వీరునాయుడు కెజిహెచ్ తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. భర్త వీరునాయుడు తునికలు కొలతల శాఖలో ప్రయివేట్ ఉద్యోగి కాగా ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.

ఘాట్ రోడ్లలో భారీ వాహనాల రాకపోకలు నిషేధం

ప్రజాశక్తి -పాడేరు:ఎన్నికల దృష్ట్యా అల్లూరి జిల్లాలో ఉన్న పలు ఘాట్ రోడ్లలో భారీ వాహనాల రాకపోక లను నిషేధించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి ఎం.విజయ సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న ఎన్నికల పోలింగ్ నిర్వహించుటకు, సిబ్బంది, సామాగ్రి తరలించడానికి ఘాట్ రోడ్లలో ఏ విధమైన అంతరాయం రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈనెల 10 నుండి 14వ తేదీ వరకు జిల్లాలో పాడేరు ఘాట్, లంబసింగి ఘాట్, మారేడుమిల్లి-భద్రాచలం ఘాట్) రోడ్ల పై భారీ వాహనాలు నిషేధించామన్నారు.

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో..

తెగిపడిన విద్యుత్ వైరు

ప్రజాశక్తి -కోటవురట్ల:మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉదయం కార్యాలయానికి వచ్చే విద్యుత్ వైరు తెగిపడి పోయింది. తెగిపడిపోయిన విద్యుత్ వైర్ కు విద్యుత్ సరఫరా ఉండడంతో కార్యాలయానికి వచ్చి వెళ్లే పలువురికి స్వల్పంగా విద్యుత్ షాక్ కు గురయ్యారు, ఆదివారం రాత్రి సమయంలో తెగిన పడినా విద్యుత్ వైరు పట్ల విద్యుత్ శాఖకు ఫిర్యాదు ఇచ్చేందుకు సైతం మండల పరిషత్ సిబ్బంది సోమవారం 12 గంటల వరకు అందుబాటులో లేక పోవడం విశేషం. దీంతో కార్యాలయాలకు వచ్చి వెళ్లే వారితో పాటు సమీపంలో ఉన్న కార్యాలయాలకు వచ్చివెల్లే వారు సైతం తీవ్ర ఆందోళన చెందారు. గతంలోనూ ఈ విద్యుత్ వైరు తెగిపడిన దాఖలాలు ఉన్నాయి. అయినా మండల పరిషత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.



ఆవరణలో తెగి పడిన విద్యుత్ వైరు

ఇదిలా ఉండగా కార్యాలయానికి ఇటీవల లక్షల రూపాయలు ఖర్చు చేసి రెండు గేట్లు ఏర్పాటు చేసినా వాటికి రాత్రి సమయంలో తాళాలు వేసే నాధుడే లేక పోవడంతో కార్యాలయ ఆవరణలో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి.కార్యాలయంలో విద్యుత్ మోటర్లు పలుమార్లు దొంగిలించిన సందర్భాలు ఉన్నాయి.

అధిక దిగుబడిపై అవగాహన



మాట్లాడుతున్నవెల్ఫేర్ సెక్రటరీ

ప్రజాశక్తి-అనకాపల్లిడెస్క్:మండలంలోని గబ్బాడలో వాణిజ్య పంటలు, సేంద్రీయ ఎరువులతో నూతన పద్ధతిలో అధిక దిగుబడిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో లిఫ్ట్ రూరల్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ సిహెచ్‌వి ఎస్ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ, పంటలు పండక పోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితులు వస్తున్నాయన్నారు. తమ సంస్థ ద్వారా రైతులకు శిక్షణ ఇచ్చి ఎక్కువ లాభదాయకంగా ఉండే పంటలు వేయించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. లిఫ్ట్ గౌరవ అధ్యక్షులు ఎస్.నూకరాజు మాట్లాడుతూ, రైతు క్లబ్‌లతో దళారీ వ్యవస్థ లేకుండా కొనుగోలు దారులకు నేరుగా విక్రయించుటకు ప్రణాళిక సిద్దం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ సొసైటీ అడ్వయిజర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వి.అప్పారావు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

తాటి ముంజెలకు గిరాకీ

ప్రజాశక్తి -కోటవురట్ల: వేసవి తాపానికి సేద తీర్చే తాటి ముంజెలకు గిరాకి ఏర్పడింది. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో అక్కడక్కడ లభించే తాటి ముంజెల ధరలు విపరీతంగా పెరిగాయి. గతంలో తాటి ముంజె రెండు రూపాయలకు లభించేది. ప్రస్తుతం అది ఐదు రూపాయలకు చేరుకుంది. ప్రధానంగా ఎండలు అధికంగా ఉండటంతో తాడి చెట్లు ఎక్కే వారు సైతం కరువయ్యారు. దీంతో ఒకసారిగా తాటి ముంజెలకు గిరాకీ ఏర్పడింది. అవి కూడా అరుదుగా లభిస్తున్నాయి. వేసవి సెలవులు కావడంతో గ్రామీణ ప్రాంతాలలో చెట్లు అధికంగా ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లి పలుచోట్ల తాటికాయలను విద్యార్థులతో పాటు పెద్దలు కూడా ఆరగిస్తున్నారు.

మండలంలో పలు గ్రామాలలో గతంలో ఇంటింటికి తిరిగి తాటి ముంజెల అమ్మకాలు చేపట్టేవారు. ఇప్పుడు అంతగా ఎక్కడా కానరాలేదు. ప్రధాన రహదారిలో కొన్ని గ్రామాల్లో మాత్రమే అమ్మకాలు చేపడుతున్నారు. వీటిని చిన్నారులు కొనుగోలు చేసి తింటున్నారు. వేసవిలో అరుదుగా లభించే వీటిని ప్రతి ఒక్కరు తినాలని పలువురు వైద్య నిపుణులు సూచిస్తున్నారు.





మజ్జిగ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ:కృష్ణదేవిపేట ఆర్టీసి కాంప్లెక్స్‌లో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.

నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలోని గత్తుం పంచాయతీ నుంచి దుర్గం గ్రామం వరకు తారు రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని వైస్ ఎంపీపీ పల్లి కొండలరావు కోరారు. మండలంలోని సోమవారం ఆ గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి లేక గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బొడ్డపుట్టు నుంచి రేషన్ సరుకులు తెచ్చుకునేందుకు రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హైమావతి, దేవుడు నాయుడు, కృష్ణారావు, మూర్తి, బాలకృష్ణ, గ్రామస్తులు బొంజు బాబు, రాజారావు, సుందర్‌రావు, కొండబాబు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-జి.మాడుగుల:మండలంలోని గెమ్మెలి పంచాయతీ రామచంద్రపాలెం గ్రామంలో సోమవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో వైసిపి పార్టీ నుండి పలువురు చేశారు. టిడిపి పార్టీలోకి 15 కుంటుంబాలు చేరినట్టు ఆమె తెలిపారు. వీరికి గిడ్డి ఈశ్వరి పార్టీ కండువాలు వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



26వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న లక్కరాజు రామారావు

అబిద్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రచారం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్కరాజు రామారావు సోమవారం అబిద్‌నగర్, రామకృష్ణనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకోవాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గంలోని కొండవాలు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని, ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

సరిపల్లిలో 'గుంటూరు' ప్రచారం

ప్రజాశక్తి-పెందుర్తి : మండలంలోని సరిపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి గుంటూరు వెంకట నరసింహామూర్తి సోమవారం ఉపాధి హామీకూలీలతో మాటామంతి నిర్వహించారు. కూలీలకు గ్లూకోజ్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసిపి పాలనలో ప్రజలపై భారాలు ఎక్కువై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అన్ని పన్నులు పెరిగి ప్రజలు బ్రతకడమే కష్టంగా ఉందని ప్రచారంలో ప్రజలు తన దృష్టికి తెస్తున్నారని పేర్కొన్నారు. స్థానికుడునైన తనను అసెంబ్లీకి పంపిస్తే ఇక్కడి సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరసింహామూర్తి సతీమణి భారతి, నీలం చిట్టి చిన్న, రాజా, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌పై వైసిపి వైఖరి బహిర్గతం చేయాలి

సిపిఐ విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమల

ప్రజాశక్తి -గోపాలపట్నం : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు వైసిపి వైఖరి ఏమిటో ఎన్నికల నేపథ్యంలో బహిర్గతం చేయాలని పశ్చిమ నియోజకవర్గ సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమల డిమాండ్‌చేశారు. కరాస ప్రాంతంలో సోమవారం విమల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రయత్నం చేస్తుంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి నిలువరించాల్సింది పోయి వారికి వంతపాడుతూ విశాఖ ప్రజలను వంచనకు గురిచేస్తోందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణకు వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమకారులను చట్టసభలకు పంపాలని కోరారు. పారిశ్రామిక ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై సిపిఐ నిరంతరం ప్రజల తరుపున నిలబడి పోరాడుతోందన్నారు. గెలిచినా, ఓడినా నిరంతరం ప్రజల్లోనే ఉంటామని ఓటర్లకు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం కూడా రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసిందని ఆరోపించారు.

గోపాలపట్నంలో...

గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో సిపిఐ నాయకులు ఇంటింటికీ వెళ్లి విమలను గెలిపించాలని కోరుతూ ప్రచారం నర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, క్షేత్రపాల్, అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శి రాజన దొరబాబు, నేతలు నాగభూషణం, బేగం, కాసుబాబు, కన్నబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అత్తిలి విమల

చిప్పాడలో ముత్తంశెట్టి ప్రచారం



ఎన్నికల ప్రచారంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రజాశక్తి -యంత్రాంగం

తగరపువలస : భీమిలి మండలం చిప్పాడ, నారాయణరాజుపేట, కృష్ణంరాజుపేట, మద్దిలపేట గ్రామాల్లో వైసిపి భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు ఎన్నికల ప్రచార సభల్లో ముత్తంశెట్టి మాట్లాడుతూ, సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలే తన విజయానికి దోహద పడతాయన్నారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి వాసు రాజు, చిప్పాడ సర్పంచ్ వి.రమాకుమారి, నాయకులు సూరిబాబు, సరగడ రఘునాథరెడ్డి, ఎంవి.రమణ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలను కలిసిన ప్రియాంక

ఆనందపురం: మండలంలోని గండిగుండం, తర్లువాడ, పేకేరు పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను సోమవారం భీమిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్తె ముత్తంశెట్టి ప్రియాంక కలిసి శీతల పానీయాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బంక సత్యం, మజ్జి వెంకటరావు, బిఆర్‌బి.నాయుడు, శ్రీనివాస్, ఇల్లాపు వెంకట్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఎంపీ అభ్యర్థి సిఎం.రమేష్‌ను ఓడించాలి

సిపిఎం ఆధ్వర్యాన ప్రచారం

ప్రజాశక్తి-దేవరాపల్లి

అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి సిఎం.రమేష్‌ను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, వి.మాడుగుల, దేవరాపల్లి మండలాల కార్యదర్శులు ఇరట నరసింహమూర్తి, బిటి.దొర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని వాలాబు, గర్సింగి పంచాయతీల పరిధిలో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రమేష్ లాంటి పారిశ్రామికవేత్తలను వలస తీసుకొచ్చిన బిజెపి, ఎలాగైనా గెలవడం కోసం కిరాయి మనుషులు పెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే జిల్లాలో వేలాది మంది కాషాయి మూకలను దింపి డబ్బు, మద్యం పంపకానికి సిద్ధం చేసిందన్నారు. ఇటువంటి వ్యక్తులను పార్లమెంటుకు పంపిస్తే ఎంతో ప్రమాదమో జిల్లా ప్రజలు ఆలోచించాలన్నారు. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు పూనుకుందని, గిరిజనులకు రక్షణగా ఉన్న అటవీ సంరక్షణ చట్టాన్ని సవరించి అటవీ ప్రాంతాన్ని అదాని వంటి కార్పొరేట్లకు కట్టబెట్టడానికి పూనుకుందని తెలిపారు. మరో సారి బిజెపి గెలిస్తే భవిష్యత్‌లో ఎన్నికలు ఉండవని, రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేస్తారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశాలను ప్రజలు అర్థం చేసుకోని బిజెపి, ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను ఓడించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని విజ్ఞప్తి చేశారు.



నినాదాలు చేస్తున్న సిపిఎం నాయకులు, గిరిజనులు

ప్రజల భూములను కాజేయడానికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజల భూములను కాజేయడానికే వైసిపి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చిందని టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు ఆరోపించారు. దేశంలో ఇప్పటి వరకు బిజెపి రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రంలోనూ ఈ చట్టాన్ని చేయలేదని తెలిపారు. ఈ చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు కోర్టులు ముందు టెంట్లు వేసి నిరసనలు తెలియజేశారని గుర్తు చేశారు. అన్ని పార్టీలు వ్యతిరేకించాయన్నారు. ఎన్నికల నేపథ్యంలో జగన్ రెడ్డిలో ఓడిపోతున్నామని భయాందోళనలు కలిగి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ చట్టం ఎందుకు చేసారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటూ నాటకాలు ఆడుతున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా ముందుకు వచ్చి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఎపి సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్‌గా పనిచేసిన పీవీ రమేష్‌కు ఆయన తల్లిదండ్రులు నుండి సక్రమించిన పట్టా భూములను మ్యూటేషన్ చేసేందుకు తహసీల్దారు నిరాకరించారని, అలాంటిది సామాన్య రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు కోట్ని బాలాజీ, కోట్ని ఉమా, కాయల ప్రసన్న లక్ష్మి, హేమ పాల్గొన్నారు.



అప్పారావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాశక్తి జనరల్ మేనేజర్, సిబ్బంది

ప్రజాశక్తి సీనియర్ పాత్రికేయులు

అప్పారావుకు అంతిమ వీడ్కోలు

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్

అనారోగ్యంతో ఆదివారం మరణించిన ప్రజాశక్తి సీనియర్ పాత్రికేయులు వడ్లమూరి అప్పారావు అంతిమ వీడ్కోలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అప్పారావు భార్య రాజమణి, కుమారులు ప్రశాంత్‌కుమార్, ప్రవీణ్, బంధువులు మృతదేహాన్ని వారి స్వగృహం నుండి ఆర్‌సిఎం చర్చికి అక్కడ ప్రార్థనలు అనంతరం శ్మశాన వాటికలో ఖననం చేశారు. అప్పారావు మృతదేహానికి ఆయన స్వగృహం వద్ద సోమవారం ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేష్, సబ్ ఎడిటర్ ఆర్‌కె.నాయుడు, నర్సీపట్నం, చోడవరం డివిజన్ ఆర్గనైజర్లు బి.రవిశేఖర్, వై.గణేష్, సర్క్యులేషన్ ఎగ్జిక్యూటివ్ కె.శంకరరావు, విలేకర్లు శ్రీరామ్మూర్తి, అనంత్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అప్పారావు భార్య, కుమారులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అప్పారావు 25 ఏళ్లకు పైగా నిజాయితీగా, నిబద్ధతతో ప్రజాశక్తి విలేకరిగా సేవలు అందించారని, ఆయన మృతి తీరని లోటని ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ వెంకటేష్ పేర్కొన్నారు. నర్సీపట్నం ట్యాక్స్ పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కె.త్రిమూర్తులురెడ్డి, ఐద్వా నాయకులు కెవి.సూర్యప్రభ, రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ, ఎస్‌ఎఫ్ఐ మాజీ నాయకులు ఎ.వెంకినాయుడు, కె.మణి, నర్సీపట్నం సీనియర్ పాత్రికేయులు చుక్కల రాము, సత్యనారాయణ, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సిహెచ్‌డిఎల్.స్వామి, బాబ్జీ, వివిధ మండలాల ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టులు, ప్రజాశక్తి విలేకర్లు జగదీష్‌బాబు, వి.శ్రీనివాసరావు, బంధుమిత్రులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

జనసేన అభ్యర్థి పంచకర్ల ప్రచారం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని బంగారమ్మ పాలెం, యాతపాలెం, ఆరిపాక, లగిశెట్టి పాలెం గ్రామాల్లో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు సోమవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దొడ్డి సూర్య ప్రకాష్, దాడి కన్నం నాయుడు, ఆడారి నాగరాజు, వి రమేష్ రాజు, ఇందల వెంకట రమణ, సాలాపు వెంకటేశ్వర రావు, శరగడం రాము, పిన్నమరాజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.